
సామాన్యుడికి దిక్సూచి
సర్దరీ జీవేందర్‌రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
AKSHAYA DEVELOPER
AD
ప్రత్యేక సంచిక
S tv
SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



# ముందు మాట

## 2013లో ప్రధాని అభ్యర్థిగా మోడీ ప్రకటనకు ముందే
## భావిభరత ప్రధానిగా ఊహించి క్యాలెండర్ విడుదల



ఏ రచనకు అయినా ప్రేరణ చాలా అవసరం. ఏ విషయాన్ని చెప్పాలన్నా లోతైన అధ్యయనం తప్పనిసరి. ఓ మనిషి గురించి చెప్పాలంటే సమాజం పట్ల అతనికి ఉన్న బాధ్యత ఏంటనేది తెలుసుకోవడం ముఖ్యం. జీవిత గమనంలో చాలా మంది మనకి తారసపడుతూఉంటారు. వారిలో చాలా మంది మనకి పరిచయం అవుతారు. అందులో కొద్ది మంది మిత్రులవుతారు. చాలా కొద్ది మంది మంచి స్నేహితులు అవుతారు. చాలా అరుదుగా అక్కడో ఇక్కడో ఒక్కరూ ఇద్దరూ చుట్టూరా ఉన్న సమాజాన్ని ఆకర్షిస్తారు. వాళ్ల దగ్గర రాజకీయ పదవులు ఉండడమో.. డబ్బు ఉండడమో దానికి కారణం కాదు. మూడున్నర దశాబ్దాల నా జర్నలిస్టు జీవితంలో నేను చాలా మందితో పరిచయాలు పెంచుకున్నాను. చాలా మంది రాజకీయ నాయకులను కలిసాను. దిగ్గజాలయిన నేతల ఇంటర్వ్యూలు చేశాను. అవన్నీ వృత్తి ధర్మంగా భాగంగా చేసుకుంటూ పోయాను. అలా చేసిన రాజకీయ నాయకుల గురించి ఏదైనా పుస్తకం రాయాలని నాకెప్పుడూ అనిపించలేదు. జీవేందర్ రెడ్డిని చాలా దగ్గరగా అధ్యయనం చేసిన తర్వాత.. ఆయన తో ప్రయాణం చేసిన వారి నుండి ఆయన గురించి మరిన్ని విషయాలు తెలుసుకున్న తర్వాత ఈ పుస్తకానికి నడుం బిగించాను.





ఈ పుస్తకం వల్ల జీవేందర్ రెడ్డికి దమ్మిడీ ప్రయోజనం ఉండదు. ఎందుకంటే ఈ పుస్తకం పది మంది చేతుల్లో పడినంత మాత్రాన ఆయనకు పదవులు వచ్చి వరించవు. ఆయన వ్యాపారాలు అమాంతం పెరిగిపోవు. మరలాంటప్పుడు ఈ పుస్తకం ఎందుకు వేయడం? అని ఎవరైనా అడగచ్చు.ఈ పుస్తకం వేయాలన్న ఆలోచన రావడానికి కారణం ఈ పుస్తకం ద్వారా నేనేదో పేరు గడించాలనో.. జీవేందర్ కు మేలు చేయాలనో కానే కాదు. ఈ పుస్తకం ద్వారా యువతకు ఏదైనా స్ఫూర్తి అందించాలన్నదే నా తపన.జీవేందర్ రెడ్డి జీవితాన్ని పరిశీలించినపుడు ఆయనలో బాధ్యత గల పౌరుడు కనిపించాడు. నిజాయితీ కలిగిన నాయకుడు కనిపించాడు. నైతిక విలువలు కలిగిన రాజకీయ నేత కనిపించాడు. చాలా మంది రాజకీయం చేస్తే 24 గంటలూ దానికే పరిమితం అవుతారు. కొందరు వ్యాపారం చేస్తే పూర్తిగా అందులోనే మునిగిపోతారు. కానీ జీవేందర్ రెడ్డి అలా కాదు. ప్రజాజీవితంలో ఎంత అవసరమో అంత వరకు రాజకీయాలకు సమయం కేటాయిస్తాడు. రాజకీయం చేసినా వ్యాపారం చేసినా ముందు కుటుంబాన్ని పోషించుకోవాలి. రాజకీయాల్లో పది మందికి సాయం చేయాలన్నా చేతిలో ఎంతో కొంత డబ్బుండాలి.ఆ అవసరం తీరితేనే మనం అనుకున్న ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లగలుగుతాం అన్న సరికొత్త సిద్ధాంతాన్ని జీవేందర్ రెడ్డి దగ్గరే గమనించాను.







రోజులో 24 గంటలు ఉంటే అందులో రాజకీయానికి ఇన్ని గంటలు. వ్యాపారానికి ఇన్ని గంటలు.. కుటుంబానికి ఇంత సమయం.. ప్రజలతో మమేకం అవవ్వడానికి ఇన్ని గంటలు అని జీవేందర్ రెడ్డి తన మెదడులోనే ఒక కేలండర్ ప్రింట్ చేసేసుకున్నారు. దానికి తగ్గట్లే ఆయన దినచర్య ఉంటుంది.ఏ ఒక్కదాన్నీ నిర్లక్ష్యం చేయరు. ఏ పనిచేసిన బాధ్యతగా నిజాయితీగా పదిమందికీ ఆదర్శంగా ఉండేలా చేస్తారని అనిపించింది. ఈ లక్షణాలే నవతరపు యువతకు తెలియజెప్పాలనిపించింది. ఈ పుస్తకం చదివిన వందమందిలో కనీసం ఇద్దరికైనా ఇది ప్రేరణగా నిలిచినా.. స్ఫూర్తిగా అనిపించినా.. నా పుస్తకం సూపర్ హిట్ అయినట్లే. నా రచనకు సార్థకత చేకూరినట్లే. అందుకే ఈ పుస్తకానికి రెడీ అయ్యాను. అయితే ఇందులో జీవేందర్ రెడ్డి గురించి పూర్తిగా చెప్పలేకపోయానని అనుకుంటున్నాను. ఏదైనా సందర్భం వచ్చినపుడు.. కొత్త విషయాలు తెలిసినపుడు మరో పుస్తకంలో చెప్పచ్చని అనుకుంటున్నాను.

రాజకీయాల్లో

లనుకునేవారు..భారతీయ సంస్కృతిని గౌరవించేవారు.. ఆధ్యాత్మిక భావజాలం ఉన్నవారు..ఈ పుస్తకాన్ని చదివి ఎంతో కొంత ప్రయోజనం పొందాలని పొందుతారని నేను నమ్ముతున్నాను. ఈ పుస్తంకలో ఎక్కడైనా ఏమైనా తెలియని తప్పులు దొర్లితే పాఠకులు పెద్ద మనసు చేసుకుని మన్నించలగరని భావిస్తున్నాను.



అనిల్ కుమార్ కుంట, సందేశ్ మీడియా సిఇఓ



జీవితంలో కొంత భాగం

# సమాజ సేవకు కేటాయించాలి

చుట్టూరా ఉన్న సమాజానికి మంచి చేయాలంటే మనం మంచి స్థితిలో ఉండాలి. ఆ మంచి స్థితి నిజాయితీగా వచ్చింది అయి ఉండాలి. ధర్మానికి అనుగుణంగా వచ్చింది అయి ఉండాలి. విలువలకు , నైతికతలకు అద్దం పట్టేలా ఉండాలి. అప్పుడే జీవితం సార్థకమవుతుంది అంటారు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బిజెపి నాయకుడు జివేందర్ రెడ్డి. ఎదుటి మనిషికి మాటల్లో నీతులు చెప్పడం జివేందర్ రెడ్డికి ఇష్టం ఉండదు.





## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

కొంపల్లి, జూన్ 7 (న్యూస్‌టుడే): క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందడంతోపాటు జాతీయ సమైక్యతావాదం బలపడుతుందని దుండిగల్ సీఐ రామచంద్రుడు అన్నారు. గండిమైసమ్మ చౌరస్తాలో ఆదివారం ఎస్.జీవేందర్‌రెడ్డి పదిరోజులుగా యువతకు

విజేతలతో దుండిగల్ సీఐ రామచంద్రుడు, భాజపానేత మల్లారెడ్డి

క్రికెట్ పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి సీఐ, భాజపా నాయకులు ఎస్.మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సూరారం కాలనీకి చెందిన యువకులు ప్రథమస్థానంలో నిలవగా, గండిమైసమ్మకు చెందిన యువకులు ద్వితీయస్థానంలో నిలిచారు. కార్యక్రమంలో బాలు, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి తాతల కాలంలో వందల ఎకరాల జమీందారీ వంశమే వారిది. తన తండ్రి హయాం వచ్చేసరికి అది 15 ఎకరాలకు పడిపోయి



తనకు ఊహ తెలిసే సరికి రెండెకరాలే మిగిలినా..ఆస్తుల కోసం ఆయన బెంగ పెట్టుకోలేదు. తన కాళ్లపై తాను నిలబడి తన రెక్కల కష్టం తోనూ తన మెదడుతోనే ధర్మబద్ధంగా జీవించాలనుకున్నారు. ఆ క్రమంలోనే తన

## పేదలకు సాయం అందించడమే

# అసలైన జీవన సిద్ధాంతం

**కుత్బుల్లాపూర్ బిజెపి నాయకుడు జివేందర్ రెడ్డి జీవన విధానం**

తనకు నచ్చిన సిద్ధాంతానికి అనుగుణంగా జీవించడమే ఆయన సిద్ధాంతం. దాన్నే జీవన విధానంగా మలుచుకున్నారాయన.




## రానున్నది బీజేపీ ప్రభుత్వమే

పేట్‌బషీరాబాద్, డిసెంబర్ 22 (టీ మీడియా): 2014 ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీతో గెలవడంతో పాటు నరేంద్రమోడీ ప్రధాన మంత్రి కావడం ఖాయమని ఆపార్టీ నాయకులు సర్గారి జీవేందర్‌రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ మండలం దూలపల్లికి చెందిన జి.భాస్కర్,పరశురాంల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది యువకులు జీవేందర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో చింతల నర్సింహ,సత్యనారాయణరెడ్డి, తలారి భాస్కర్, బాబు ముదిరాజ్, శ్రీనివాస్, వినోద్, రాజు, సురేష్‌కుమార్, నాగరాజు, సంతోష్‌కుమార్, మల్లేష్, భాస్కర్‌యాదవ్, నరేష్‌యాదవ్‌తో పాటు హనుమాన్ యువజన సంఘం నాయకులు, పాల్గొన్నారు.

జీవేందర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరుతున్న యువత



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బౌరం పేటలో జన్మించిన జివేందర్ ఆదాయంలో కొంత వాటాని పేదలకు సాయం చేసేందుకే ఖర్చు చేస్తున్నారు.



# నరేంద్ర మోదీని ప్రధానిని చేసుకోవాలన్నదే పంతం

## కాషాయ భావజాలంపై ప్రేమతోనే ఆరెస్సెస్‌లోకి ప్రవేశం

20 ఏళ్ల వయసు వచ్చే సరికి జీవేందర్ రెడ్డికి చుట్టూరా ఉన్న సమాజం పట్ల అవగాహన వచ్చింది. రాష్ట్రంలోనూ దేశంలోనూ చోటు చేసుకుంటోన్న రాజకీయ పరిణామాలను గమనిస్తూ వచ్చారు. ప్రపంచంలో ఏం జరుగుతోందో ఓ కంట కనిపెడుతూ వచ్చారు.



సమాజానికి సేవ చేయాలంటే ఏదో ఒక రాజకీయ పార్టీలో ఉండాలనుకున్నారు. అప్పట్లో కాంగ్రెస్, టిడిపిలు బలంగా ఉండేవి. కాకపోతే ఆ రెండు పార్టీల సిద్ధాంతాలూ తనకు సరిపడవని ఆయన తేల్చుకున్నారు. ఆరెస్సెస్ భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు.

ఆరెస్సెస్ లో కొనసాగుతూ ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అక్కడి నుండి బిజెపిలో యాక్టివ్ అయ్యారు . కుత్బుల్లాపూర్ మండల యువ మోర్చా కన్వీనర్ గా నియమితులయ్యారు. ఆ తర్వాత కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ అయ్యారు. ఆయన బిజెపిలో చేరే సరికి బిజెపి అంత బలంగా లేదు.2004 ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గద్దె దిగింది. దేశంలోనూ ఎక్కువ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఉంది. ఆ సమయంలో జీవేందర్ రెడ్డి బిజెపిని బలోపేతం చేసే యజ్ఞంలో తనవంతు పాత్ర తాను పోషించారు. 2013 ప్రాంతంలో నరేంద్ర మోదీని ప్రధాని అభ్యర్థిగా ప్రొజెక్ట్ చేస్తారన్న ప్రచారం జరిగింది.2014 ఎన్నికల్లో ఆయన్నే ప్రధాని అభ్యర్థిగా ప్రకటించారు. ఇక అప్పట్నుంచి



బిజెపిలో చాలా చురుగ్గా పాల్గొన్నారు. ఒకపక్క కుటుంబ బాధ్యతలు, మరో పక్క సమాజంలో సేవా కార్యక్రమాలు మరో పక్క వ్యాపారం చేసుకుంటూనే బిజెపికోసం అహోరాత్రులు శ్రమించారు.





**కాలమానిని ఆవిష్కరించిన మల్లారెడ్డి**

క్షుడు జీవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానిని ఆదివారం గండిమైసమ్మ కూడలిలోని పార్టీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో యువతకు సరైన ప్రాధాన్యం ఉంటుందన్నారు. భాజపా మండల అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, నేతలు రామారావు, సత్యనారాయణరెడ్డి, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'పోరు యాత్ర'కు తరలిన బీజేపీ శ్రేణులు



**లాంబాడీల నృత్యాల మధ్య బహిరంగ సభకు వెళ్తున్న నేతలు**

దూలపల్లి, న్యూస్‌లైన్: నగరంలోని నిజాం కళాశాల గ్రౌండ్‌లో జరిగిన బీజేపీ పోరు యాత్ర మహాసభకు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు ...

## సేవా కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలి : మల్లారెడ్డి

[illegible]



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి

[illegible]



బౌరంపేటలో భాజపా నేతలు



[illegible]

## అరెస్టుల పర్వం





అరెస్టయిన తెలంగాణవాదులు



[illegible]

## కుత్బుల్లాపూర్

### ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలి

**స్వచ్ఛంద సంస్థలకు భాజపా నేత మల్లారెడ్డి పిలుపు**



[illegible]

## చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

మండిగల్, మే 3 (టీ మీడియా) : బాటసార ... దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పా... చేయడం అభినందనీయమని బీజేపీ రాష్ట్ర ఉ... ధ్యక్షుడు డా.ఎస్.మల్లారెడ్డి అన్నారు. కుత్బు... పూర్ మండలం కమిటీ బీజేపీ ప్రధాన కార్య... ఎనుగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిజాం... గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ... ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ క... బోయిన శ్రీశైలంయాదవ్, నేతలు ఎస్.జీవేం... దర్‌రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రా...



ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

హైదరాబాద్ | శనివారం | జూన్ | 15 | 2013 సాక్షి

# 'చలో అసెంబ్లీ'కి పోలీసు అడ్డంకి



బీజేపీ నాయకుడు జీవేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుంటున్న దుండిగల్ పోలీసులు



వైఎంఎస్ ఫంక్షన్ హాలు వద్ద ఆందోళన చేస్తున్న జేఏసీ నాయకులు

- పలువురు నాయకులు అరెస్టు
- గస్తీ నిర్వహిస్తూ నాయకుల హౌజ్ అరెస్టు
- తెలంగాణ వాదులపై కేసుల నమోదు, సాయంత్రం విడుదల

కుత్బుల్లాపూర్, న్యూస్‌లైన్:

'చలో అసెంబ్లీ' ముట్టడి సందర్భంగా పోలీసులు రెండు రోజుల నుంచి తెలంగాణ వాదులను పెద్ద ఎత్తున అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తెలంగాణ తీసాగర్, టీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పప్పిరెడ్డి సురేందర్‌రెడ్డి, జగద్గిరిగుట్ట డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు పున్నారెడ్డి, కేసీఆర్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూదగాని వెంకటేశ్ గౌడ్, బీజేపీ నాయకుడు సురేష్‌రెడ్డి, శ్రీరాములు గౌడ్, మురళీకృష్ణ, అశోక్‌రెడ్డి, జెస్సీ పాల్, జాకీర్, కుంట సిద్ధి రాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, ఉప్పల సంతోష్ కుమార్ గుప్త, గడ్డం శ్రీధర్ ముదిరాజ్, ఏ.మోహన్‌రెడ్డి, జి.సత్యనారాయణ గౌడ్, రామనర్సయ్య, సర్గారి జీవేందర్‌రెడ్డి, మల్లేశ్, సీహెచ్ లక్ష్మీనారాయణ, జే.పోచయ్య, సంజీవ్, సీపీఐ నాయకులు వెలయ్య, వరమ్మ, పండరి, వెంకటరెడ్డి, జహంగీర్, సుభాష్,




పోలీసు నిర్బంధంలో శంభీపూర్ రాజు, తదితర నాయకులు

నేపథ్యంలో తమను మూడు రోజుల ముందుగానే దుండిగల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. 24 గంటలు తరువాత మెజిస్ట్రేట్ ముందు

## నగర శివారుల్లో ఉవ్వెత్తున్న ఉద్యమం





### అరెస్టులు ఆందోళనలతో తెలంగాణ నినాదం



### తెలంగాణవాదులు అరెస్టు

## యువతకు బీజేపీలో ప్రాధాన్యం



-సర్గారి జీవేందర్‌రెడ్డి, ఖుత్బుల్లాపూర్ యువమోర్చ ఇన్‌ఛార్జి, రంగారెడ్డి యువమోర్చ కార్యదర్శి

## నిర్బంధాల మధ్య చలో అసెంబ్లీ సక్సెస్



పోలీస్‌స్టేషన్‌లో నినాదాలు చేస్తున్న టీఆర్ఎస్, బీజేపీ, జేఏసీ నేతలు

- గండిమైసమ్మ చౌరస్తాలో మెరుపు ధర్నా అరెస్టు చేసిన పోలీసులు
- జై తెలంగాణ నినాదాలతో దద్దరిల్లిన దారా





కొంపల్లి గృహనిర్బంధంలో...

# తెలంగాణా ఉద్యమంలోకి

# ఉక్కుపిడుగులా ఉరికాడు

## లాఠీ దెబ్బలు తింటూ తెలంగాణా సాధనకోసం పోరాడాడు

బిజెపిలో కొనసాగుతూనే తెలంగాణా రాష్ట్రం కోసం జరుగుతోన్న ఉద్యమంలోకి ఉరికారు జీవేందర్ రెడ్డి. మన రాష్ట్రం మనకి కావలసిందే అన్న లక్ష్యంతో కదం తొక్కారు.



బీజేపీ నాయకుడు జీవేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుంటున్న దుండిగల్ పోలీసులు



పిడికిళ్లు బిగించారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి లో పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నారు. ఉదయాన్నే వచ్చి పోలీసులు అరెస్ట్ చేసుకుపోయిన ఘటనలు కొల్లలు. ఢిల్లీలో జంతర్ మంతర్ మైదానంలోనూ తెలంగాణా కోసం ఉద్యమించారు.



ప్రస్తుత కేంద్ర మంత్రి తెలంగాణా బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణాలో ఉద్యమించినపుడు ప్రకాష్ జవదేకర్ వంటి సీనియర్ నేతలు కూడా పాల్గొన్నారు. అప్పుడు పోలీసులు ప్రయోగించిన టియర్ గ్యాస్ ఉద్యమకారులను నరకయాతన పెట్టింది.అన్ని కష్టాలనూ రాష్ట్రం కోసం భరించారు. 2014 ఎన్నికల ముందు తెలంగాణా రాష్ట్ర బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయంటారు జివేందర్ రెడ్డి. ప్రతీ తెలంగాణా పౌరుని జీవితంలో తెలంగాణా సాధనను మించిన పెద్ద పండగ మరొకటి ఉండదంటారు జీవన్ రెడ్డి.





# చేసిన సాయం చెప్పుకోరు చేసిన మంచి గొప్పనుకోరు

## మంచి ఎవరి దగ్గర ఉన్నా అంది పుచ్చుకోవాలంటారు

తాను సంపాదించిన దాంట్లో..తనకున్న దాంట్లో కొంత మొత్తాన్ని పేదలకోసం ఖర్చు చేస్తారు జీవేందర్ రెడ్డి. ఎక్కువగా మున్సిపల్ కార్మికులకు ఎన్నో విధాలుగా సహాయం అందిస్తూ ఉంటారు. కార్మికుల ఇళ్లల్లో పెళ్లిళ్ల జరిగినా.. ఇతరత్రా శుభకార్యాలు జరిగినా తనకు చేతనైనంత సాయం అందిస్తారు. కరోనా సమయంలో ఎందరో పేదలకు ఆహార పదార్థాలు, మందులు అందించారు.





కరోనా కష్టకాలంలో వృత్తి పరంగా పనులు లేక ఇబ్బందులు పడ్డ పురోహితులు, అర్చకులకు ప్రత్యేకించి ఆర్ధికంగా ఆదుకుని మానవత్వం చాటుకున్నారు జివేందర్ రెడ్డి. పూట గడవడమే కష్టమయ్యే కూలీ నాలీ శ్రామిక వర్గాలకు వైద్య సేవలు అందించేందుకు ఓ ఆసుపత్రి పెట్టించారు జివేందర్ రెడ్డి. ఒకరితో కలిసి పెట్టించిన ఆసుపత్రిలో తన వాటా కింద పెట్టిన పెట్టుబడికి బదులుగా తనకు లాభాలు వద్దని తాను చెప్పిన పేదలకు ఉచితంగా వైద్యం అందించాలన్న షరతు పెట్టారు. అది సజావుగా నడుస్తోన్న తరుణంలో కొన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు నానా రభస చేయడంతో ఆ ఆసుపత్రి కాస్తా మూత పడింది.





అప్పట్నుంచి వ్యక్తిగతంగానే జివేందర్ రెడ్డి తోచిన సాయాలు చేస్తున్నారు. మంచి చేద్దామన్నా అడ్డుకునే రాజకీయాలు సమాజానికి అవసరమా ? అంటారాయన. ఎంత సాయం చేసినా ఏ నాడూ ఆయన చెప్పుకోలేదు. ఆయన దగ్గర సాయం పొందిన వారు తమకు జివేందర్ రెడ్డి సాయం చేశారని చెప్పడమే తప్ప జివేందర్ రెడ్డి నోరు తెరిచి ప్రచారం చేసుకోరు. చేసిన సాయం చెప్పుకోకూడదంటారాయన. తాను చేసిన మంచి పనులు కూడా గొప్పవని ఆయన చెప్పరు.. నిరాడంబరంగా చేయాల్సింది చేసుకుపోతారంతే.





2013లో మోడీ సభకు గేటుపాసుల పంపిణీ


Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

# యువత ధార్మిక బాటను ఎన్నడూ వీడకూడదు


## నిజాయితీకి పెద్ద పీట వేసినపుడే నీతిమయ సమాజం ఆవిష్కృతమవుతుంది

యువతకు మీరేమైనా సందేశం ఇస్తారా అంటే.. ఎవరూ ఎవరికీ సందేశాలు ఇవ్వకూడదంటారు. నేటి యువతకు తాము ఏం చేయాలో వారికి బాగా తెలుసునంటున్నారు జీవేందర్ రెడ్డి. కాకపోతే యాంత్రికమయం అయిపోయిన యుగంలో యువత హిందూ ధర్మం అందించిన నైతిక విలువలను తమతో పాటు గుండెల్లో పదిలంగా ఉంచుకోవాలని అంటారు. మన ధర్మమే మనల్ని కాపాడుతుందని అంటారు. ఆధ్యాత్మిక చింతనకు పెద్ద పీట వేసే జీవేందర్ రెడ్డి తమ



నియోజక వర్గంలో ఎన్నో దేవాలయాల అభివృద్ధికి తన వంతు ఆర్థిక సాయం అందిస్తూ వస్తున్నారు.





యువత తమ ఉద్యోగాలు..వ్యాపారాలు చేసుకుంటూనే తమ కుటుంబాలకు కొంత సమయం కేటాయించి.. కొంత సమయాన్ని సమాజ సేవకు  కేటాయించాలని సూచిస్తారు .జీవేందర్ రెడ్డి సమాజ సేవను బాధ్యతగా భావించాలంటారు. తన తల్లి కేన్సర్ వ్యాధితో మరణించడం తన జీవితంలోనే కోలుకోలేని విషాదంగా భావించే జీవన్ రెడ్డి తనకి ఆడబిడ్డ పుట్టిన క్షణాలను జీవితంలోనే తిరుగులేని ఆనందభరిత ఘడియలంటూరు. భారత దేశం ప్రపంచానికి నాయకత్వం వహించే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. నరేంద్ర మోదీని అగ్రదేశాలే  బిగ్ బాస్ అని పిలుస్తున్నాయని ఆయన అంటున్నారు.

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



# సమయపాలనలో మోదీకి వారసుడు

**అందుకే సమచరులకు ఆయన ను లోకల్ మోదీ అంటారు.**

**భారతీయ సంస్కృతికి పట్టం కట్టడమే తన జీవిత లక్ష్యం అన్న జివేందర్ రెడ్డి**



నమ్మిన సిద్ధాంతం ఎప్పుడూ గుండెల్లో బలంగా ఉండాలి. దానికోసం అంకిత భావంతోనే అడుగులు వేయాలి. అదే సమయంలో సమాజంలో పౌరుడిగా తమపై ఉన్న బాధ్యతలను నిర్వర్తించాలి. అందులో నిజాయితీగా ఉండాలి. అంతటితో సరిపోదు..కుటుంబం బాధ్యతకూడా చూసుకోవాలి.

కుటుంబంలో తమపై ఆధారపడే వారికోసం కొంత సమయం కేటాయించాలి. వారి బాగోగులు చూసుకోవాలి. సమాజంలో బీదా బిక్కీ ముసలీ ముతకా ఉంటారు. వారిని చేతనైనంత వరకు ఆదుకోవాలి. ఇవన్నీ కూడా ఆరెస్సెస్ బాల్యం నుంచే నేర్పుతుంది.



ఆరెస్సెస్ భావజాలాన్ని అణువణువూ నింపుకున్నారు జివేందర్ రెడ్డి. అందుకే దాన్ని తుచ తప్పకుండా పాటిస్తారు. కుటుంబాన్ని పోషించాలన్నా..చుట్టూరా ఉన్న సమాజానికి సేవ చేయాలన్నా.. నమ్మిన ఆరెస్సెస్ భావజాలాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు ధార్మిక కార్యక్రమాలు చేపట్టాలన్నా కూడా  ఆర్థిక దన్నూ ఉండాలి. దానికోసం ఏదో ఒక ఉద్యోగమో వ్యాపకమో చేయాలి. ఉద్యోగం కాకపోతే వ్యాపారమైనా చేయాలి. ధర్మబద్ధంగా సంపాదించిన దాంతో అనుకున్న లక్ష్యాలని సాధించుకోవాలి. ఇదీ జీవన్ రెడ్డి ఫిలాసఫీ. అందుకే తన రోజు వారీ జీవితంలో కొంత సమయాన్ని కుటుంబానికి..కొంత సమయాన్ని సమాజానికీ...మరి కొంత సమయాన్ని బిజెపి కార్యక్రమాలకు..మిగిలిన సమయాన్ని వ్యాపారానికి కేటాయించుకుంటూ వస్తున్నారు జివేందర్ రెడ్డి. ఈ క్రమంలో



అద్భుతమైన సమయ పాలన పాటిస్తున్నారు.




Stv SANDESH
www.Sandeshtv.in

అలాగే సంపాదించిన దాంట్లోనే తాను అనుకున్న అన్ని లక్ష్యాలకు తలో ఇంత కేటాయించుకుంటూ వస్తున్నారు. అన్నీ కూడా కూల్ గా చేసుకుపోతూ ఉంటారు. ఈ క్రమంలోనే జివేందర్ రెడ్డిని లోకల్ మోదీ అని పిలుస్తూ ఉంటారు  ఆరెస్సెస్, బిజెపి సర్కిల్స్ లో. అయితే పొగడ్తలను ఎప్పుడూ తలకెక్కించుకోరు జివేందర్ రెడ్డి. చిరునవ్వుతోనే వాటిని పక్కన పెట్టేసి అనుకున్న లక్ష్యం



దిశగాఅడుగులు వేస్తూ ఉంటారు. జీవితాంతం ధర్మబద్ధంగా , న్యాయబద్ధంగా,చట్టబద్ధంగా జీవిస్తూ హిందూ సంప్రదయాలు..సంస్క ృతిని గుండెల నిండా నింపుకోవాలంటారు జివేందర్ రెడ్డి.











# పచ్చదనాన్ని ప్రేమిస్తాడు ..

# పర్యావరణాన్ని గుండెల్లో పెట్టుకుంటాడు

చాలా మంది సిద్ధాంతాలు వల్లె వేస్తారు తప్ప వాటిని ఆచరించరు. ధర్మాన్ని ఎదుటి వారికి బోధిస్తారు తప్ప తాము పాటించరు. లోక కల్యాణం అంటే అందరూ పెళ్లిళ్లు చేసుకోవడం కాదు.. లోకం ఆనందంగా ఉండడం. అంటే లోకమంతా పచ్చదనంతో మెరవడం. అంటే ప్రకృతి హాయిగా ఉండడం అంటారు జివేందర్ రెడ్డి. రాజకీయాల్లో ఆయనకు సనాతన ధర్మాన్ని పరిరక్షించే బిజెపి అంటే గౌరవం. ఆయన వ్యాపారం చేసినా చట్టబద్ధంగా నిజాయితీగా వ్యవహరిస్తూ వచ్చిన ఆదాయంలో పేదలకు తోచిన సాయం చేస్తారు. ఇవే సరిపోవంటారు ఆయన. ప్రతీ మనిషీ తన జీవితంలో కనీసం వెయ్యి మొక్కలైనా నాటితేనే భావితరాలు ఊపిరి పీల్చుకోగలుగుతారని భూమి ఆకుపచ్చదనంతో కళ కళ లాడుతుందని జివేందర్ రెడ్డి అంటూ ఉంటారు. అనడమే కాదు బాధ్యతగా మొక్కలు నాటి అవి చెట్లుగా ఎదిగే బాధ్యతను తీసుకుంటున్నారు. తాను చేయడమే



కాకుండా తన బంధుమిత్రులతోనూ ఇలానే మొక్కలు నాటిస్తూ ఉంటాడు. ఇది ఒక నిరంతర ప్రక్రియ అంటారాయన.



**రాజకీయమైనా...వ్యాపారమైనా విలువలతో పనిచేశాడు**

# ధర్మాన్ని నమ్మాడు..

# కాషాయాన్ని గుండెల్లో పెట్టుకున్నాడు



**చేతనైతే సాయం చేస్తాడే తప్ప చీమకు కూడా హాని తలపెట్టని మానవతావాది**

జీవేందర్ రెడ్డి  నాకు మంచి మిత్రుడే కాదు నాకు వరసకి తమ్ముడు కూడా అవుతాడు. ఏదైనా ఓ మంచి సలహా ఇస్తే దాన్ని ఎప్పటికీ గుండెల్లో పదిలంగా దాచుకుంటాడు. ఎప్పుడైనా తారసపడితే ఫలానా విషయంలో నువ్వు చెప్పిన మంచి సలహా కారణంగానే నేను అలా చేశాను అని నిజాయితీగా గుర్తు చేస్తాడు.

ఉన్నంతలో పదిమందికీ సాయం చేయాలని అందరికీ చెబుతాడు. తాను చేస్తాడు. అన్నింటికన్నా గొప్ప విషయం ఏంటంటే మిన్ను విరిగి మీద పడ్డా అబద్ధం ఆడడు..ఎవ్వరికీ అన్యాయం చేయడు. చీమకు కూడా అపకారం తలపెట్టని మానవత్వాన్ని కారుణ్యాన్నీ మనసు నిండా నింపుకున్న మంచి వాడు  జీవేందర్ .



-రవీందర్ రెడ్డి, అడ్వొకేట్

## చేసిన మేలు ఎన్నటికీ మరవడు... ఉన్నత ఆశయాలు ఎప్పటికీ వీడడు

జీవేందర్ రెడ్డి  నా బాల్య స్నేహితుడు. చదువుకునే రోజుల్లో నాకు జూనియర్. అయినా మంచి మిత్రులం. ఏ పని అయినా విలువలతో చేయడం అతనికి బాల్యం నుంచే అలవాటు. చేతనైతే సాటి మనిషికి సాయం చేస్తాడే తప్ప ఏ ఒక్కరికీ ఇంత వరకు హాని చేసిన మనిషి కాదు. ఎవరైనా కష్టాల్లో ఉంటే చాలు కరిగిపోతాడు. ఏ విధంగా సాయం  చేయగలనా అని ఆలోచిస్తాడు.

తన ఖర్చులుపక్కన పెట్టి అయినా సరే ఆదుకుంటాడు. చేసిన సాయాన్ని ఎవరికీ చెప్పుకోడు. చాలా  కష్టపడే మనస్తత్వం. బిజెపి సిద్ధాంతాలను ప్రాణంగా భావిస్తాడు. అందుకే కాషాయ జెండాని ఏళ్ల తరబడి మోస్తూనే ఉన్నాడు. అది కూడా చాలా ప్రేమగా గౌరవంగా. బిజెపి సిద్ధాంతాలకోసం చిత్తశుద్ధితో పనిచేసే అతి కొద్ది మందిలో జీవేందర్ రెడ్డి  ఒకరని చెప్పడానికి గర్వపడతాను.



-శ్రీధర్  (జీవేందర్ రెడ్డి చిన్ననాటి స్నేహితుడు)

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

క్రమశిక్షణకు మారు పేరు..

# చిత్తశుద్ధికి కేరాఫ్ అడ్రస్ జీవేందర్ రెడ్డి

## సహజ మిత్రుడిగా సహచరుల మనసులు గెలుచుకున్న మానవతావాది



జీవేందర్ రెడ్డిని 30 ఏళ్లుగా చూస్తున్నాను. నాకు మంచి మిత్రుడే కాదు మంచి శిష్యుడు కూడా. అద్భుతమైన వ్యక్తిత్వం కలవాడు. స్నేహ భావం మెండు. అందరితోనూ సహజ మిత్రుడిగా కొనసాగుతూ ఉంటాడు. ఇక జీవితంలో ఎంతో అవసరమైన క్రమశిక్షణకోసం ప్రాణాలిచ్చేంత నిజాయితీ పరుడు. రాజకీయాల్లోకి అడుగు పెట్టాలన్న ఆకాంక్షతో వచ్చినపుడు నేనొకటే చెప్పాను. ఆర్థికంగా కూడా మనం ఎదుగుతూ రాజకీయంగా విస్తరించేందుకు కృషి చేస్తే అందరూ మనల్ని నమ్ముతారని అన్నాను. ఆ క్రమంలోనే రియల్ ఎస్టేట్ రంగాన్ని ఎంచుకున్నాడు. పట్టుదలగా పని ప్రారంభించాడు. కసిగా రాజకీయాలు చేశాడు. అటు వ్యాపారంలోనూ ఇటు రాజకీయాల్లోనూ విశ్వసనీయత సాధించిన అరుదైన నాయకుడిగా ఎదుగుతున్నాడు. ఆయన మంచి బిజెపి కార్యకర్తే కాదు సమర్ధవంతుడైన పారిశ్రామిక వేత్త. తిరుగులేని వ్యాపార వేత్త. వేలాది మందికి సాయం చేసే సామాజిక వేత్తగా కూడా ఆయన ఎదగాలని...రాజకీయంగా పై మెట్లు ఎక్కాలని నేను హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నాను. నా కంఠంలో ప్రాణాలు ఉన్నంత వరకు జీవేందర్ రెడ్డి ఎదుగుదలలో నా వైపు నుండి ఎటువంటి సాయం కావాలన్నా ఆనందంగా చేస్తాను.

-మోహన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు



## బిజెపి సిద్ధాంతాలను పాటిస్తూనే

# ఎంచుకున్న రంగంలో ఎదిగిన జీవేందర్



పార్టీ కార్యక్రమాల్లో ఎప్పుడూ చురుగ్గా పాల్గొంటూనే ప్రజలకు సేవ చేస్తున్నాడు

బౌరం పేట అంటేనే బిజెపికి కంచుకోట. నేను సర్పంచ్ గా ఉన్నప్పటి నుండి జీవేందర్ రెడ్డి పార్టీలో చాలా చురుగ్గా, చిత్తశుద్ధితో , నిజాయితీగా పనిచేస్తున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే అంకిత భావంతో పనిచేస్తున్నాడు జీవేందర్ రెడ్డి. అతన్ని చూస్తే నేనే కాదు బిజెపి పార్టీ నాయకత్వమే గర్విస్తోంది. ఎందుకంటే నమ్మిన సిద్ధాంతాన్ని అనుసరిస్తూనే..మరో వైపు తాను ఎంచుకున్న రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాడు. నిజాయితీగా ఎదిగి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారు. అతనికి మరింత బంగారు భవిష్యత్తు ఉందని కచ్చితంగా చెప్పగలను. నాకు తెలిసి బిజెపిలో చాలా మంది యువకులు పార్టీకి పనిచేస్తూనే ఉద్యోగాల్లో, వ్యవసాయాల్లో, వ్యాపారాల్లో ఉన్నత స్థాయికి ఎదిగారు. అటువంటి వారిలో జీవేందర్ రెడ్డి లాంటి వారు చాలా అరుదుగా ఉంటారు.



అటువంటి కార్యకర్తల వల్లనే బౌరం పేటలో బిజెపి 40 ఏళ్లుగా తిరుగులేని రాజకీయ శక్తిగా కొనసాగుతోంది.అతను మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదిస్తున్నాను.

**-మల్లా రెడ్డి, బిజెపి సీనియర్ నేత**

# చేసిన మేలును మరవడు..

# గురువుల మాటను తప్పడు

## ఒక్కో మెట్టు ఎక్కుతూ గురువులను మెప్పించిన ధీరుడు

ప్రతీ మనిషి ఎదుగుదలలో చుట్టూరా ఉన్న వారి పాత్ర ఎంతో కొంత ఉంటుంది. అందరికన్నా ఎక్కువగా గురువుల పాత్ర కీలకం. గురువులంటే పాఠశాలల్లో విద్యాబుద్ధులలు నేర్పే ఉపాధ్యాయులే కాదు. జీవితం అనే బడిలో ఎంచుకున్న రంగంలో పైకి ఎదగాలంటే ఆ రంగంలో ఎదగడానికి అవసరమైన పాఠాలు నేర్పే అనుభవజ్ఞుల సాయం చాలా అవసరం. అటువంటి వారే ఏం చేయాలో ఏం చేయకూడదో నేర్పుతూ ఉంటారు. అటువంటి ముగ్గురు గురువుల నుంచి చాలా నేర్చుకున్నాను కాబట్టే తాను అనుకున్న రంగంలో అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా ఎదగ్గలిగానని జీవేందర్ రెడ్డి అంటారు. ఆర్థికంగా ఎదగాలంటే..వ్యాపారంలో మెలకువలు తెలియాలి. జీవేందర్ రెడ్డి జీవితంలో ఆయన చేపట్టిన వ్యాపార రంగంలో ఇటువంటి చిట్కాలను ముగ్గురు నేర్పారు. జలవేందర్ రావు, రామారావు, రామ్ రెడ్డి లు తన జీవితాన్నే మార్చేశారని జీవేందర్ రెడ్డి అంటారు. ఆ ముగ్గురినీ తన జీవితాంతం మర్చిపోలేనని వారికి ఎప్పటికీ రుణపడే ఉంటానని జీవేందర్ రెడ్డి వినయంగా అంటారు. మంచి గురువులు దొరకడం శిష్యులు చేసుకున్న అదృష్టం కావచ్చు.కానీ మంచి శిష్యుడు దొరకడం గురువులకు దొరికిన మహాభాగ్యమే అంటారు ఈ ముగ్గురూ.జీవేందర్ రెడ్డి గురించి జలవేందర్ రావు, రామారావు, రామ్ రెడ్డి సందేశ్ మీడియాతో మాట్లాడుతూ జీవేందర్ రెడ్డిలో నిజాయితీ.. ఒకరికి హాని చేయకూడదన్న లక్ష్యం చూసే తాము





వ్యాపారంలో ఎదగడానికి తమకు తోచిన సలహాలు ,సూచనలు ఇచ్చామన్నారు. అయితే వాటిని జీవేందర్ రెడ్డి చిత్తశుద్ధితో అంకిత భావంతో పాటించాడు కాబట్టే విజయం సాధించాడని హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ సలహాలతో జీవేందర్ రెడ్డి ఉన్నత శిఖరాలు అధిరోహించడం తమకు సంతోషంగా ఉందన్న ముగ్గురూ జీవేందర్ రెడ్డి నిండునూరేళ్లూ సిరి సంపదలతో..సుఖ సంతోషాలతో.. రాజకీయాల్లోనూ.. వ్యాపారంలోనూ జోడు గుర్రాల బండిపై దూసుకుపో వాలని ఆశీర్వదిస్తున్నారు.





tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

## కార్యకర్తలను ప్రేమగా చూసుకుంటాడు
## పార్టీని తల్లిలా చూసుకుంటాడు

### జీవేందర్ రెడ్డి వంటి నాయకులు చాలా అరుదుగా కనిపిస్తారు



రాజకీయ పార్టీలు బలోపేతం కావాలంటే కింది స్థాయి కార్యకర్తలు హుషారుగా ఉండాలి. వారు ఆనందంగా ఉంటేనే హుషారుగా ఉండగలుగుతారు. తనతో పనిచేసే కింది స్థాయి కార్యకర్తలను కనిపెట్టుకుని వారికి ఏంకావాలో తెలుసుకుని దానికి తగ్గట్లు నడుచుకునే నాయకుడు జీవేందర్ రెడ్డి. ఆయన ఏ పని చేసినా ఏ బాధ్యత తీసుకున్నా నూటికి నూరుశాతం కష్టపడతారు. బిజెవైఎం మండల కార్యదర్శిగా ఉన్నప్పుడు కార్యకర్తలను తన సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకునేవారు. తానేం తింటే వారికి అదే పెట్టించేవారు. పార్టీలో పనిచేసే ప్రతీ ఒక్కరికీ పార్టీయే తల్లివంటిదని చెప్పేవారు జీవేందర్ రెడ్డి. ఆ పార్టీకి బిడ్డగా మనం బాధ్యతగా ఉండాలనేవారు. ఇక ఆయన గుప్తదానాలకు కొదవే లేదు. ఎంతమందికి సాయం చేశారో లెక్కా పత్రాలు ఉండేవి కావు. కుడి చేత్తో సాయం చేస్తే ఎడం చేతికి తెలియకూడదనుకునే మనిషి జీవన్. నా బిడ్డకి పెళ్లి చేయాలని అనగానే ఇంటికి వచ్చి డబ్బులు తీసుకుని పో అన్నారు జీవేందర్ రెడ్డి. నాకే కాదు నాలాంటి వారు చాలా మందకి ఇలాంటి సాయాలు నా కళ్ల ముందరే చేశారు. కానీ చేసిన సాయాన్ని చెప్పుకోరు. మంచి మానవత్వం దేశభక్తి ఉన్న గొప్ప యువనాయకుడు జీవన్ రెడ్డి. ఆకుల మల్లేష్, జీవేందర్ రెడ్డికి సన్నిహితుడు, బిజెపి నేత

## జీవన్‌ను లోకల్ మోదీ అని పిలిచే వాళ్లం

### బిజెపి వంటి ధార్మిక పార్టీకి జీవన్ వంటి నేతలు చాలా అవసరం



జీవన్ రెడ్డిని మేం లోకల్ మోదీ అని పిలిచేవాళ్లం. ఎందుకంటే సమయపాలనలోనూ పార్టీ పట్ల నిబద్ధతలోనూ ప్రధాని నరేంద్ర మోదీ నే స్ఫూర్తిగా తీసుకుని జీవన్ చాలా కష్టపడ్డాడు. పేదల పట్ల జాలి దయ ఉన్న నాయకుడు. రాజకీయ నాయకులు ప్రజలతో మమేకం అవ్వాలి. ప్రజల కష్టాలు అర్థం చేసుకోగలగాలి. నా మిత్రుడు జీవేందర్ రెడ్డి అటువంటి అరుదైన యువ నాయకుడని చెప్పడానికి నేను చాలా గర్వపడుతున్నాను. ఆయన ఆలోచనతీరు ఎంత గొప్పగా ఉంటుందో చెప్పడానికి ఒక ఉదాహరణ చెబుతాను. నేను జీవన్ పన్నెండేళ్లుగా కలిసి వ్యాపారాలు చేసుకుంటున్నాం. ఓ సారి మేం కారులో వెళ్తోంటే దారి మధ్యలో ఓ రోడ్డు ప్రమాదం జరగింది. జీవన్ వెంటనే కారు ఆపి గాయాల పాలైన వ్యక్తిని తన కారులో ఎక్కించుకుని ఆసుపత్రికి తీసుకుపో యాడు. వైద్యం ఖర్చులు తానే భరించాడు. అంతే కాదు బాగా రక్తం కారడంతో రక్తం ఇవ్వాల్సి వస్తే తానే రక్తదానం చేశాడు. చాలా మంది పేదలకు ఏ అవసరం వచ్చినా జీవన్ ఆదుకుంటాడు. అది తన డ్యూటీ అనుకుంటాడే తప్ప గొప్ప పని చేశానని ఎప్పుడూ అనుకోడు. గొప్పలు చెప్పుకోడు. పేద పిల్లల చదువుకూ సాయం చేశాడు. బిజెపి వంటి ధార్మిక పార్టీకి జీవన్ సరియైన నాయకుడని నా అభిప్రాయం. రేపటి భారతానికి జీవన్ వంటి నాయకుల అవసరం చాలా ఉంది.బిజెపిలో ఆయన ఉన్నత శిఖరాలు అధిరోహించి జాతీయ రాజకీ యాల్లోనూ తనదైన ముద్ర వేయాలని ఆకాంక్షిస్తున్నాను. విజయం అందుకుంటా డని నమ్ముతున్నాను.సంతోష్ కుమార్, జీవేందర్ రెడ్డి స్నేహితుడు, వ్యాపార భాగస్వామి

## జీవేందర్ రెడ్డి లాంటి యువనాయకత్వం పార్టీకి ..దేశానికీ అవసరం

### బిజెపి బలోపేతానికి మొక్కవోని దీక్షతో కృషిచేసిన ధీరుడు జీవన్

చుట్టూరా ఉన్న వారంతా బాగుండాలని కోరుకునే మంచి మనస్తత్వం కలిగిన నాయకుడు జీవేందర్ రెడ్డి అంటున్నారు ఆయనతో ఏళ్ల తరబడి కలిసి పనిచేసిన కదుర్ల రాజశేఖర్. దుండిగల్ గ్రామ పంచాయతీలో వార్డు మెంబర్ గా



తాను గతంలో పోటీ చేసినపుడు తన గ్రామం కాకపోయినా వచ్చి తన కోసం ప్రచారం చేయడమే కాకుండా తను గెలిపించడానికి విశేషంగా కృషి చేసిన మంచి స్నేహితుడు జీవేందర్ రెడ్డి అంటున్నారు రాజశేఖర్. తాను పది ఓట్ల తేడాతో ఓడిపోయినా జీవన్ చేసిన సాయాన్ని మర్చిపోలేనంటారు రాజశేఖర్. బిజెపిలో జీవేందర్ రెడ్డి ఉన్నత శిఖరాలు అధిరోహించగలగడానికి అవసరమైన అన్ని అర్హతలు నాయకత్వ లక్షణాలు ఆయనలో ఉన్నాయని కొనియాడారు రాజశేఖర్. భారతీయ జనతా పార్టీకే కాదు..దేశానికి కూడా జీవన్ వంటి అంకిత భావం చిత్తశుద్ధి నిస్వార్థ సేవాగుణం ఉన్న నాయకుల అవసరం ఎంతైనా ఉందంటున్నారు శేఖరా చారి.








# జీవేందర్ రెడ్డి వ్యాపార సంస్థలు











# అయోధ్యా పురిలో కళ కళ లాడిపోతోన్న
# భవ్య రామమందిరం



**ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితమైన ఆధ్యాత్మిక నిలయం**
**దశాబ్దాల కల నెరవేరిందని సంబరపడిపోతోన్న భారతావని**

అశేష రామ భక్తులకు ఆనందదాయకం. అయోధ్య రాముని ఆలయం నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఆరంభమైంది.. జగదానంద కారకుని కొలిచి తరించే భక్తులు... ఎప్పుడెప్పుడా అని ఎదరు చూసిన శుభతరుణం కళ్ల ముందు సాక్షాత్కరించడంతో ప్రతీ భారతీయుడి గుండెల్లో ఆనందాన్ని నింపింది. కోట్లాది మంది భక్తులు రామ నామ స్మరణలతో తపిస్తోన్న చారిత్రక ఘట్టం ఆవిష్కృతం కావడంతో రామ భక్తుల చిరకాల వాంఛ నెరవేరినట్లయ్యింది.





# అయోధ్యా మధురా మాయా కాశీ కాంచీ అవంతికా

## పురీ ద్వారవతీ చైవ సప్తైతే మోక్షదాయికా

స్కందపురాణం దేశంలోని ఏడు మోక్షపురాల్లో ఒకటిగా అయోధ్యను పేర్కొంది.అగ్ని, బ్రహ్మపురాణాలు అయోధ్య పాపాలను నాశనం చేసే నగరంగా కీర్తించాయి.యోగినీతంత్రంలో కూడా అయోధ్య ప్రస్తావన ఉంది. అధర్వణ వేదం అయోధ్యను దేవనిర్మిత నగరంగా ప్రకటించింది. తరగని ఆధ్యాత్మిక చింతనకు ఆయువుపట్టు. ధర్మవర్తనకు, ప్రజారంజ కమైన పాలనకు దిక్సూచి. సనాతన భారతీయ సాంస్క ృతిక హర్మ్యానికి హృదయపీఠి అయోధ్య.కోట్లాది మంది హిందువుల చిరకాల స్వప్నం నెరవేరే తరుణం ఆసన్నమౌతోంది. జగదానంద కారకుని ఆలయం అతిత్వరలోనే ఈ జగతిని పావనం చేయనుంది.కౌసల్యా తనయుడు జన్మించిన అయోధ్యలోనే శ్రీరామచంద్రుడి ఆలయం...అశేష హిందువులను పరవశింప చేస్తోంది.



పాలనకు కొలమానం రామరాజ్యం అయితే...ఉన్నతమైన జీవన విధానానికి ఆదర్శం ఆ శ్రీరాముడే. ఇపుడు దేశం నలుమూలల నుండి భక్తులు అయోధ్యకు తరలి వస్తున్నారు. బాల రాముని దర్శించుకుని తరించిపోతున్నారు.

### రామనామ స్మరణ చేస్తే చాలు

# సకల పాపాలూ హరిస్తాయి


### రామనామ జపం చేస్తే చాలు సకల సుఖాలు వరిస్తాయి



జన్మజన్మలుగా ఆత్మను అంటిపెట్టుకుని ఉన్న కర్మఫలాలు దహించి వేసే శక్తి రామ శబ్దానికి ఉంది. అలాంటి శ్రీరామచంద్రుడు పుట్టి, పెరిగిన పవిత్ర భూమి, పాలించిన దైవ భూమి అయోధ్య. ఆ అయోధ్యలోనే రామ మందిరం. ఆ మందిరంలో బాలరాముడుగా కొలువు తీరిన శ్రీరామచంద్రుడు...భక్త జన కోటికి అభయం ఇస్తున్నాడు. అయోధ్య రామ మందిరాన్ని 2024 జనవరి 22న ప్రధాని మోదీ ప్రారంభించారు.. అయోధ్య రామమందిరం గర్భగుడిలో ప్రతిష్ఠించనున్న శ్రీరాముడి విగ్రహాన్ని ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేసింది శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్. శ్రీరామచంద్రుడు పుట్టిన నేల అయోధ్య. ఆయన పెరిగిన పుణ్య భూమి అయోధ్య. అందుకే...రామ మందిరం గర్భగుడిలో బాల రాముడిని ప్రతిష్ఠించారు.నిష్ణాతులైన శిల్పులు మూడు భిన్నమైన నమూనాల్లో మూడు శ్రీరామ విగ్రహాలను తయారు చేశారు. మూడు బాల రాముడి విగ్రహాల ఎత్తు 51 అంగుళాలే. ఐదేళ్ల బాలరాముడిని తలపించేలా వాటిని తయారు చేశారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఓటింగ్లో... హెరిటేజ్ సైన్సు నిపుణులు, శిల్ప కళా నిపు ణులు, సాధువులు, ఆధ్యాత్మికవేత్తలతో కూడిన బృందం పాల్గొంది. వీరిలో ఎక్కువ మంది మొగ్గు చూపిన విగ్రహాన్ని... గర్భగుడిలో ప్రతిష్ఠించేందుకు స్వీకరించారు. మిగిలిన రెండు విగ్రహాలను ఆలయంలో వేర్వేరు చోట ప్రతిష్ఠించారు. ఎంపిక చేసిన విగ్రహాన్ని...జనవరి 22న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అయోధ్య రామమందిరం గర్భగుడిలో ప్రతిష్ఠించారు. బాలరాముని విగ్రహ సౌందర్యాన్ని చూసి యావత్ దేశం పులకించిపోతోంది.

### విమానాశ్రయానికి రామాయణ రచయిత వాల్మీకి పేరు రైల్వే స్టేషన్ కు శ్రీరామ ధామ్‌గా అభివర్ణించిన యంత్రాంగం

అయోధ్య ఎయిర్ పోర్ట్ కి మహర్షి వాల్మికీ పేరు పెట్టారు. ఏటా 10 లక్షల మంది ప్రయాణికుల రాకపోకలను అనువుగా 15 వందల కోట్ల రూపాయలతో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేశారు. అలానే అయోధ్య రైల్వేస్టేషన్ పేరుని అయోధ్య ధాం గా మార్చారు. అత్యాధునిక వసతు లతో రైల్వేస్టేషన్ని అభివృద్ధి చేశారు. . నాలుగు గోపురాలతో అయోధ్య ధామ్ జంక్షన్ నిర్మించారు. రైల్వేస్టేషన్ భవనం మధ్య గోపురాన్ని రాముడి కిరీటం ప్రేరణతో డిజైన్ చేశారు. రెండు అంతస్థుల భవనంపై రెండు శిఖర్లను... జానకి ఆలయం నుంచి ప్రేరణగా తీసుకుని నిర్మించారు.త్రేతాయుగంలో సరయూ నది ఒడ్డున... అయోధ్యాపురిలో చైత్రశుద్ధ నవమి నాడు పునర్వసు నక్షత్రంలో దశరథమహా రాజు, కౌసల్యాదేవి దంపతులకు శ్రీరాముడు




జన్మించాడు. ఇప్పుడు కలియుగంలో అదే అయోధ్య మందిరంలో జగదభి రాముడు...జనవరి 22 మధ్యాహ్నం పవిత్రమైన మృగశిర నక్షత్రాన బాల రాముడుగా అయోధ్య మందిరంలో కొలువు తీరాడు. భక్తజన కోటి జీవితాలను ధన్యం చేశాడు. .కోట్లమంది రామభక్తుల చిరకాల స్వప్నం సాకారం కావడంతో దేశమంతటా భక్తులు జన్మ చరితార్థం అయ్యిందని భావిస్తున్నారు.



# 2500 సంవత్సరాల పాటు చెక్కుచెదరని విధంగా ఆలయ నిర్మాణం



## కోట్లాది మంది భారతీయుల మనసు దోచేలా శిల్ప కళా సౌందర్యం

కోసలదేశంలో ఉన్న అయోధ్యను... మానవేంద్రుడైన మనువు స్వయంగా నిర్మించాడు. అందుకే ఈ నగరం అంత లోక ప్రసిద్ధి చెందింది అంటూ బాలకాండలో అయోధ్యని వర్ణించాడు వాల్మీకి. అంతటి వైభవాన్ని మళ్లీ మన ముందుకు తీసుకు వచ్చింది అయోధ్య రామమందిరం. ఆ రామయ్యతండ్రి ఆలయాన్ని దర్శించి పునీతమవడానికి...ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులు అయోధ్య వైపు బారులు తీరుతున్నారు. అయోధ్య రామమందిర నిర్మాణం అనే మహా పవిత్ర కార్యంలో అనేక రూపాల్లో సాధారణ భక్తులు కూడా భాగస్వామ్యులైయ్యారు.రామరాజ్యం అంటే సకల శుభాలకు నెలవు. ధర్మానికి కొలువు. అలాంటి రాముడు జన్మించిన పవిత్ర భూమిలో రామ మందిర నిర్మాణం చేయడం అంటే మాటలు కాదు కదా. అందుకే ఆలయ నిర్మాణంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. సాధారణంగా పురాతన కట్టడాలను 500 ఏళ్ల అనాలసిస్తో నిర్మిస్తారు. కానీ రామ మందిరాన్ని 2500 ఏళ్ల దూరదృష్టితో నిర్మించారు. ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు గానీ భూకంపం కానీ వచ్చినా 2500 ఏళ్ల వరకు చెక్కుచెదరదు.ఆలయం మొత్తం భారతీయ సంస్క ృతి ప్రతిబింబించేలా నాగర శైలిలో నిర్మించారు. అష్టభుజి ఆకారంలో గర్భగుడిని తీర్చిదిద్దారు. భారతదేశంలో గర్భగుడి అష్టభుజి



ఆకారంలో ఉన్న దేవాలయాలు చాలా తక్కువ. కానీ అయోధ్య రామాలయం గర్భగుడి ఆ ఆకారంలోనే తీర్చిదిద్దారు. ఇది అయోధ్య మందిర విశిష్టతల్లో ఒకటి. అష్టభుజి ఆకారం విష్ణువుతో ముడిపడి ఉంది. ఆలయ శిఖరం కూడా అష్టభుజి ఆకారంలోనే ఉంది. ఉత్తర భారతం, పశ్చిమ, తూర్పు ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే నాగర శైలిలో ఆలయాన్ని నిర్మించారు.అయోధ్య రామమందిరంలో గర్భగుడితోపాటు ఐదు మండపాలు నిర్మించారు. గుఢ్ మండపం, రంగ మండపం, నిత్య మండపం, ప్రధాన మండపం, కీర్తన మండపం. ఈ ఐదు మండపాల గోపురాల పరిమాణం 34 అడుగుల వెడల్పు, 32 అడుగుల ఎత్తులో ఉండేలా డిజైన్ చేశారు.. ఆలయం పొడవు 380 అడుగులు, వెడల్పు 250 అడుగులు. గర్భగుడి మొత్తాన్ని మక్రానా పాలరాతి స్థంభాలతో నిర్మించారు. బరువు, వాతావరణపరంగా ఎదురయ్యే సవాళ్లను పరిగణలోకి తీసుకుని ఆలయం మొత్తంలో 392 స్థంబాలను ఏర్పాటు చేశారు.



S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

# ఆలయ నిర్మాణంలో వివిధ రాష్ట్రాల భాగస్వామ్యం

**రామచంద్రుని ఆలయానికి పనిచేస్తే జీవితం ధన్యం అంటోన్న భక్త జనం**



అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణంలో యావత్ దేశం పాలు పంచుకుంది. ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు తమకు తోచిన రీతిలో రామమందిర నిర్మాణంలో భాగమై పులకించిపోయారు. ఈ ఆలయ నిర్మాణంలో హైదరాబాద్ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. అయోధ్య రామ మందిర ద్వారాలను భాగ్యనగరంలోనే తయారు చేశారు. ఆలయ నిర్మాణం కోసం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా ఎంపిక చేసిన వస్తువుల్ని సిద్ధం చేశారు. ప్రవేశ ద్వారాలకు రాజస్థాన్ మార్బుల్స్ రాళ్లను అమర్చగా.. తమిళనాడు నుంచి పెద్ద గంటలు తయారు చేశారు.. ఇక రామాలయానికి వినియోగించే ద్వారాలు హైదరాబాద్లో రూపు దిద్దుకున్నాయి. హైదరాబాద్ బోయిన్ పల్లికి చెందిన అనురాధ టింబర్ డిపోలో రూపుదిద్దుకున్న అయోధ్య రామ మందిర ద్వారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నిలువెత్తు రామయ్య రూపాన్ని ఒకే చెక్కపై చెక్కిన తీరు అబ్బురపరుస్తోంది. రామ మందిర ద్వారాల తయారీ కోసం తమిళనాడుకు చెందిన కుమారస్వామి.. రమేష్ తో పాటు మొత్తం 60 మంది రేయింబవళ్లు పని చేశారు.అనురాధ టింబర్ డిపో వాళ్లు ఇచ్చిన నమూనా...ఆలయ ట్రస్ట్ కి నచ్చడంతో...ప్రధాన ద్వారాలు, తలుపులు చేసే ఆర్డర్ ఇచ్చారు. ఎంతో ప్రత్యేకతలతో పాటు విశేషాలతో రామాలయం తలుపులను రూపు దిద్దారు. తమిళనాడుకు చెందిన కుమారస్వామిరమేష్, ఆయన బృందం ఈ తలుపులు తయారు చేశారు.శ్రీరామచంద్రుడి ఆలయ ద్వారాల కోసం అత్యంత శ్రేష్టమైన కలపని ఉపయోగించారు.. ఎలాంటి ఇనుము, స్టీల్, బోల్ట్ లు లేకుండా కేవలం కలపతోనే వీటి తయారీ జరిగింది. ట్రస్ట్ సూచించిన విధంగా ప్రధాన ద్వారాలు, తలుపులను తయారు చేశారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా, ఆ రాముడి సేవతో తరించడమే మహాభాగ్యంగా ఈ ద్వారాలు తయారు చేశామని ... అనురాధ టింబర్ డిపో ఓనర్ చెప్పారు.. ఇలానే దేశవ్యాప్తంగా ఎందరో రామమందిర నిర్మాణంలో భాగమై తరించారు.



ఒకటే బాణం. ఒకటే ధర్మం. రామ బాణానికి తిరుగులేదు. రాముడిచ్చిన మాటకి ఎదురులేదు. సత్యవాక్కు పరిపాల కుడైన రామచంద్రడు...సర్వ జీవుల పట్ల దయ కలిగినవాడు. అసూయలేని వాడు. ఆడిన మాట తప్పనివాడు.దేవతలకు కూడా భయాన్ని కలిగించే ధీశాలి. ఒక్క మాటలో చెప్పాలంటే...ఆయన సకల గుణాభిరాముడు. ఆయన నడయాడిన నేలపైన...రామ మందిర నిర్మాణం జరుగుతుంటే...సరయు నది ఆనంద తాండవం చేస్తోంది. భక్తజనకోటికి స్వాగతం పలికింది. .అయోధ్యలో రామ మందిర నిర్మాణం. ఆ దేవదేవుడు పుట్టిన, పెరిగిన పవిత్ర భూమిలో ఆయన ఆలయం. వందల ఏళ్ల కల...దాన్ని మోదీ హయాంలో బిజెపి ప్రభుత్వం నిజం చేసింది.. అంతటి మహత్ కార్యంలో భాగం పంచుకునే అదృష్టం కోసం ప్రపంచం నలుమూలల నుంచి వ్యక్తులు, వ్యవస్థలు, సంస్థలు...అందరూ తపించారు. ఏదో ఒక విధంగా భాగమై తరించారు. బీహార్లోని మిథిలా శ్రీరాముని అత్తగారి నగరం. తమ అల్లుడు ఆలయ ప్రారంభత్సవం సందర్భంగా...మిథిల నుంచి పాగ్, పాన్, మఖానా పంపించారు.అయోధ్య రామమందిరం గర్భగుడిలో పాలరాతితో చేసి బంగారు పూత పూయించిన... 8 అడుగుల ఎత్తు ఉన్న సింహాసనాన్ని



# ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రామమందిర ఆవిష్కరణ

## అయోధ్య సందర్శించేందుకు తరలి వెళ్తోన్న భక్తులు

ఏర్పాటు చేశారు. ఈ పీఠంపైనే బాల రాముడి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఎనిమిది అడుగుల ఎత్తు, నాలుగు అడుగుల వెడల్పుతో ఉండే ఈ బంగారు సింహాసనాన్ని రాజస్థాన్లోని హస్తకళాకారులు తయారు చేశారు.మరోవైపు నేపాల్ నుంచి కూడా అయోధ్య రాముడికి పట్టువస్త్రాలు, ఆభరణాలు, కానుకలు వచ్చాయి. జనక్పూర్ ధామ్ నుంచి యాత్రగా ఆ కానుకలను తీసుకొచ్చి అయోధ్య రాముడికి సమర్పించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటా, రెండా...ఆ జానకిరాముడి సేవభాగ్యంలో ప్రపంచ వ్యాప్తంగా హిందూ భక్తులు పరితపించి పోయారు. వివిధ రంగాల ప్రముఖులు సాధు సంతుల రాకతో అదిరిన ఆరంభోత్సవం 2024 జనవరి 22న రామమందిర ప్రారంభోత్సవం కోసం...శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర టస్ట్ కనీవినీ ఎరుగని ఏర్పాట్లు చేసింది. వేలాది మంది అతిథులను ఆహ్వానించింది. విశిష్ట అతిథులుగా న్యాయమూర్తులు, శాస్త్రవేత్తలు, రచయితలు, కవులు, సాధువులు, పూజారులు, శంకరాచార్యులు, మత పెద్దలు, మాజీ సివిల్ సర్వెంట్లు, రిటైర్డ్ ఆర్మీ అధికారులు, న్యాయవాదులు, సంగీత విద్వాంసులు మరియు పద్మశ్రీ మరియు పద్మభూషణ్ అవార్డుల గ్రహీతలు భక్తి



ప్రపత్తులతో ఈ వేడుకకు వచ్చారు.. ఈ వేడుకలో వివిధ వర్గాలకు చెందిన దాదాపు 4,000 మంది సాధువులు పాల్గొన్నారు.లోక కల్యాణం కోసం తాను తలపెట్టిన యజ్ఞానికి రాక్షసులు విఘ్నాలు కలిగిస్తున్నారనీ, వాళ్ల ఆటలు కట్టించడానికి రాముడిని తన వెంట పంపమనీ విశ్వామిత్రుడు అడిగినప్పుడు ఆ తండ్రి దశరథుడికి ఎంత కష్టం కలిగిందో కద. తమ రాముడి పరిస్థితి చూసి నిన్నమొన్నటివరకూ అయోధ్యావాసులకూ అంతే కష్టం కలిగింది. రాముడి గుడి లేని ఊరు ఊరే కాదు అనుకునే దేశంలో... అదీ జగదానందకారకుడి జన్మస్థలమైన అయోధ్యలో... రాముడికి గుడి లేదనే వారి బాధ తీరిపోయింది. దశాబ్దాల పాటు సాగిన రామజన్మభూమి వివాదంలో ఎన్నో వింతలూ విశేషాలూ చోటు చేసుకు న్నాయి. వివాదాస్పద స్థలం మాకు చెందాలంటే కాదు మాకు చెందాలని ఎవరు ఎంత వాదించినా...ఆ స్థలం సొంతదారు రాముడేనని స్పష్టం చేసింది సర్వోన్నత న్యాయస్థానం. రామమందిర ఆలయ నిర్మాణం ప్రారంభంతో భక్తజనకోటికి బాలరాముడుగా జగదానంద కారకుడు దర్శనం ఇస్తున్నాడు. దేశంలో ప్రతీ ఒక్కరూ ఇపుడు ఛలో అయోధ్య అంటున్నారు. జైశ్రీరాం అని మురిసిపోతున్నారు.

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



# ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించబోతోంది

## జూన్ నుంచి ఎన్డీయే హ్యాట్రిక్ హయాం మొదలు కాబోతోంది

## పదేళ్ల  కమలం పాలనలో దేశం పెద్ద ముందడుగు వేసిందన్న నరేంద్ర మోదీ

ప్రపంచ దేశాలన్నీ భారత నాయకత్వాన్ని కోరుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. అన్ని రంగాల్లోనూ మన దేశం ప్రపంచ దేశాలను వెనక్కి నెట్టి ముందుకు దూసుకుపోతోందన్నారాయన. కేవలం పదేళ్లలోనే భారతీయుల మైండ్ సెట్ మార్చడం ద్వారా దేశ ముఖచిత్రాన్ని అద్భుతంగా మార్చగలిగామని ఆయన చెప్పుకొచ్చారు. ఓ ప్రైవేటు మీడియా ఏర్పాటు చేసిన సమ్మిట్ లో పాల్గొన్న నరేంద్ర మోదీ  భారత దేశ ఆలోచనల గురించి అద్భుతమైన ప్రసంగం చేశారు. పదేళ్ల క్రితం ఉన్న పాలకుల ఆలోచనలు విధానాలు ఒకలా ఉంటే  2014 నుండి దేశం శరవేగంగా పరుగులు పెట్టడం నేర్చుకుందని అది గత పదేళ్లలో తమ ప్రభుత్వం



తీసుకున్న నిర్ణయాలు విధానాలే కారణమన్నారు మోదీ.' గతంలో అవినీతి, కుటుంబ పాలన, పక్షపాత ధోరణులతో  పాలకులు దేశాన్ని భ్రష్టు పట్టించారని మోదీ దుయ్యబట్టారు. తాము అధికారంలోకి రావడంతోనే మొత్తం వ్యవస్థలన్నింటినీ ప్రక్షాళన చేశామన్నారు. 2014కి ముందు ఉన్న వ్యవస్థలు, ఆఫీసులు, ఫైళ్లే ఇప్పుడూ ఉన్నాయి. కానీ గతంలో ఏ పనీ ముందుకు సాగేది కాదు. దశాబ్దాల తరబడి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉండేది. మేం వచ్చాక ప్రతీ పనీ శరవేగంగా జరుగుతోంది. కళ్లముందే పెద్ద పెద్ద ప్రాజెక్టులు పూర్తి అవుతున్నాయి. వెను వెంటనే అవి జాతికి అంకితం అవుతున్నాయి. పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో ఒక్క పైసా కూడా వృధాపోవడం లేదు..ప్రతీ పైసా సద్వినియోగం అవుతోంది. అది కూడా పారదర్శకంగా సాగుతోంది అందుకే దేశం ప్రగతి పథంలో పెద్ద ముందడుగు వేయగలిగింది అన్నారు నరేంద్ర మోదీ. వచ్చే జూన్ నుంచి కేంద్రంలో ఎన్డీయే మూడో దఫా పాలన మొదలు కాబోతోందని ఎన్నికలకు ముందే మోదీ ధీమా వ్యక్తం చేశారు. రానున్న అయిదేళ్ల పాలనలో భారత దేశాన్ని ప్రపంచ దేశాలు అసూయపడే రీతిలో అభివృద్ధి చేస్తామన్నారు మోదీ.











# నాటి పాలకులు భరతీయులను తక్కువగా అంచనా వేశారు

## మేం వచ్చాక వారి నైపుణ్యాలను సమర్థవంతంగా వినియోగించాం

గతంలో దేశాన్ని పాలించిన పాలకులంతా భారతీయులను చాలా తక్కువగా అంచనా వేశారని మోదీ ఆరోపించారు. పదేళ్ల పాలనలో తాము తెచ్చిన విప్లవాత్మక మార్పులు దేశాన్ని పరుగులు పెట్టిస్తున్నాయన్నారు. కేవలం పదేళ్ల వ్యవధిలోనే భారత్ ప్రపంచంలోనే అయిదో ఉత్తమ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్న మోదీ రానున్న కొన్నేళ్లలోనే మరింత పైకి




దూసుకుపోతామన్నారు. డి మానిటైజేషన్ నేపథ్యంలో డిజిటల్ ఎకానమీలో దూసుకుపోయిన భారత్ కరోనా సమయంలో తన సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. భారతీయులకు రక్షణ కవచాన్ని అందించడంతో పాటు ఎన్నో ప్రపంచ దేశాలకు వ్యాక్సీన్లు అందించిన ఘనత మనదే అన్నారు. డిజిటల్ ఎకానమీ.. కరోనా కట్టడిలో విజయం తో 140 కోట్ల మంది భారతీయులకు ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందననారు.






# వెలుగు బాట

AKSHAYA DEVELOPERS
AD



## జీతేందర్‌రెడ్డి గారికి



## జన్మదిన శుభాకాంక్షలు

అనిల్ కుమార్ కుంట....

సందేశ్ మీడియా...

93933 44405

ప్రత్యేక సంచిక